# జీవాత్మ

## A Living Soul

## ఉపోద్ఘాతము

*మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడుడి. మనము దేవుని పిల్లలమే. ఈ హేతువు చేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గానీ ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయన యందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును.*

*1 యోహాను 3:1-3*

యోహాను తీర్మానమంతటినీ మన మనస్సులలో ఉంచుకొని బైబిలును ఆది కాండము నుండి ప్రకటన గ్రంథము వరకు అధ్యయనము చేయక పోయినట్లయితే దేవునికథ యొక్క ప్రధాన అంశము నుండి మనము నిశ్చయముగా పక్కదారిపడతాము. దేవుని కథను చదువుటకు సూత్రమేమంటే మనము వ్యక్తిగత వృత్తాంతమును చదువు చుండగా, "జీవాత్మలను దేవుని కుమారులుగా అభివృద్ధి చేయుటను గూర్చి ఈ చిన్న కథలో దేవుడేమి చేయుచున్నాడు?" అని మనము అడుగవలెను. ముందటి పాఠము నుండి, సృష్టిలో దేవుని ఉద్దేశము అప్పుడు, ఇప్పుడు కూడా పరలోకమందలి ఆయన నిత్య రాజ్యములో పిల్లలను కలిగియుండుట అని తెలిసికొన్నాము. "ఆదామునందు" పరిపక్వత చెందిన ప్రజల కొరకు ఇది దేవుని ఒకేఒక ప్రణాళిక. దేవుని మరియు క్రీస్తు రాజ్యములోనికి తిరిగి జన్మించిన క్రైస్తవులకు నేడిది సంభవిస్తుంది (యోహాను 1:12, 13; 3:3-8; కొలొస్స. 1:12-14). చిన్నపిల్లలు, వారి మనస్సులు మరియు మనస్సాక్షు లలో పరిపక్వత చెందనంత వరకు దేవుని రాజ్యములో నిలిచి ఉంటారు. (లూకా 18:16; రోమా 2:14, 15).

ఈ పాఠములో **మనలను సృజించుటలోని దేవుని ఉద్దేశముతో జీవాత్మల రూప కల్పన** ఎలా సమ్మతిస్తుందో మనము చదువుతాము. మనము తన పిల్లలుగా ఉండుటకు దేవుడు ముందుగానే మనలను నిర్ణయించినాడు అని నమ్మని ప్రజలు, దేవుని ఆత్మీయ రాజ్యములోనికి విశ్వాస ద్వారము ఏర్పాటు చేయబడిన విధానములో వారి బైబిలు పఠనములో అభివృద్ధి చెందరు. వారు వారి ఆత్మల ఎదుగుదలలో మహిమ నుండి అధిక మహిమకు రూపాంతరము చెందరు (2 కొరింథీ. 3:18). మన ఆత్మీయ ఎదుగుదలతో బైబిలు పఠనము మరెక్కువ వ్యక్తిగతమవుతుంది. మనకేమి తెలుసో మరియు దానిలో మనకున్న విశ్వాసము, మరెక్కువ నేర్చుకొనుటకు మరియు బలమైన విశ్వాసమునకు కొత్త పరిధవుతుంది.

క్రైస్తవుల విశ్వాస నిర్మాణము యొక్క క్రమమైన వృద్ధి కొరకు ఈ పాఠముల అంశములు ఎన్నుకొనబడినవి. మరో విధముగా దేవుడు మనలను ఎందుకు సృజించినాడు అను లేఖనములు నమ్మబడకపోయినట్లయితే, లేఖనముల యందు విశ్వాసము కలిగి యుండు స్థితిలో మనముండము. మనము ఎలా సృజింపబడినామో ఈ పాఠములో చర్చించటమైనది. అంశముల వారీగా ఉన్న ఈ వరుస పాఠముల యొక్క ఉద్దేశము "ఆధారపడు స్థితిలో ఉన్న క్రైస్తవులు" తమ కొరకు తాము బైబిలు చదువుకొనునట్లు ప్రోత్సహించుట. అనేక సందర్భములలో "బోధ నా కప్పగించండి" అను వైఖరి, "క్రైస్తవులు" అని పిలువబడిన వారిని సృష్టిలో దేవుని ఉద్దేశమునకు దూరముగా నడిపించుచున్నది.

కొత్త నిబంధన పత్రికలు మరియు ఇతర ప్రతులు వ్రాయబడక మునుపు దేవుని వాక్యము వినుటకు క్రైస్తవులు, బోధకుల, ఉపదేశకుల మాటలు విన్నారు (2 తిమోతి 2:2). లోకమునందలి ప్రజలు మరియు "కొత్తగా జన్మించిన పిల్లలు" క్రైస్తవ బోధకులు, ఉపదేశకుల నుండి దేవుని వాక్యము వినుట ఇప్పుడు కూడా ప్రాముఖ్యమే (అపొ. కార్య. 8:4; తీతు 1:9; 2:3-5; 1 పేతురు 2:2, 3). అయినప్పటికి, పేపరు మీద వ్రాయబడి పరిశుద్ధాత్మ ద్వారా యేసుచేత మన కివ్వబడిన దేవుని సొంత మాటలు మనము కలిగి యుండుటవలన, ప్రతి క్రైస్తవుడు దేవుని వాక్యమును సొంతగా వినుట ద్వారా విశ్వాసమును అభివృద్ధి పరచుకొనవచ్చును (రోమా 10:17). నిరక్షరాస్యులైన క్రైస్తవులు చదువుట నేర్చుకొనవచ్చును, అయితే ఆలోపు వారు, తమ కొరకు దేవుని వాక్యమును చదువమని ఇతరులను అడుగవచ్చును. విద్యగల వారే తెలివిగలవారు కాదు. మొదటి శతాబ్దపు క్రైస్తవులనేకులు నిరక్షరాస్య బానిసలై యుండవచ్చును (1 కొరింథీ. 7:21). "నేను వచ్చు వరకు చదువుటయందును, హెచ్చరించుట యందును, బోధించుట యందును జాగ్రత్తగా ఉండుము" (1 తిమోతి 4:13) అని అపొస్తలుడైన పౌలు తిమోతికి వ్రాసినాడు.

"తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసుక్రీస్తు నందును ఉన్న థెస్సలొనీ కయుల సంఘమునకు" 1 థెస్స. 1:1 అని పౌలు వ్రాసినాడు. "ఆ హేతువు చేతను, మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మా వలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్లు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి. గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయు చున్నది" 1 థెస్స. 2:13. వీరు సభ్యులని గమనించుము. క్రైస్తవులముగా మనలో దేవుని వాక్యము కార్యసిద్ధి కలుగజేయకపోయి నట్లయితే, దేవుని వాక్యమును మన సొంతగా చదువుట ద్వారా మన "విశ్వాస ద్వారమును" తెరువవలసిన అవసరమున్నది. ఈ పాఠముల యొక్క గురి, ఇతరులను తక్కువగా విని, తమకు తాము ఎక్కువ చదువు కొనవలెనని క్రైస్తవులను ఒప్పించుట (హెబ్రీ 5:11-6:3).

ఈ పాఠము యొక్క పరిమాణము మొదటి పాఠము వలెనే ఉంటుంది. లేఖన ములు వాటి సందర్భములో తెలియజేయబడినవి. ప్రతి విద్యార్థి, వారెందుకు సృజింప బడినారో వివరించు పద్ధతిని, నిజముగా నమ్మినారో లేదో వారిని వారు ప్రశ్నించు కొనుటకు ప్రోత్సహించబడినారు. మనము నమ్మినది సత్యమే మరేమి కాదు అని మనము విశ్వసించినామా? మన విశ్వాస ద్వారమును పెద్దది చేయుటకు ఇదొక్కటే మార్గము.

## పాఠము

*దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాశికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.* *ఆది. 2:7*

అర్థము చేసికొనుటకు ఇది కష్టమైన వాక్యము కాదు. ఇది మానవుల యొక్క రెండు భాగముల వేదాంతమును వివరిస్తుంది. ఈ వివరణ ఏకదేవ క్రైస్తవ మతస్తులకు ప్రాముఖ్యమైన విషయము. అంచెలంచెలుగా నిర్మించబడు విశ్వాస అధ్యయనము కొరకు ఈ వేదాంతము నందలి విశ్వాసము ప్రాణాధారము. అనగా, “ఆదామునందలి” మానవజాతి మట్టి శరీరములో దేవుని నుండి వచ్చిన ఆత్మ ఫలితమని మనము నమ్మకపోయినట్లయితే, మనము మన బైబిలు అధ్యయనములో ముందుకు సాగలేమని చెప్పవచ్చును. మానవ శరీరములు మట్టిలో కలిసిపోతాయను సంగతిని నాస్తికులు కాదనలేరు. ఆస్తికులు దీనిని అంగీకరిస్తారు మరియు, ఆత్మ అయిన జీవాత్మ అను భాగము కూడా ఉందని అంగీకరిస్తాము. శరీరము, ఆత్మ అను రెండు తత్వములు కలిసి అమ్మ కడుపు నుండి జీవాత్మగా రూపుదిద్దుకుంటాయి. ఆత్మ శరీరము ఏకమైన తరువాత జీవాత్మ అను మూడవ తత్వము రూపుదిద్దుకుంటుంది. (1 థెస్స. 5:23లో పౌలు సూచించిన మూడు తత్వములను ఇది వివరించవచ్చును).

మన ఆత్మలు దేవుని యెద్ద నుండి వచ్చినవి తిరిగి దేవుని యెద్దకు వెళతాయి (ప్రసంగి 12:7; హెబ్రీ 12:9). విశ్వాసము ద్వారా దేవుని పిల్లలుగా గుర్తింపు పొందిన తరువాత, మన ఆత్మల ఆధారమును గూర్చిన సత్యమును అంగీకరించుట మన విశ్వాసము యొక్క ద్వితీయ ప్రాముఖ్య విషయమవుతుంది. మన విశ్వాసము కొరకు కేంద్రీకరించవలసిన ఈ విషయములపై మనము తొట్రిల్లకూడదు. దేవుడు తన స్వరూపమందు “మానవుల ఆత్మను రూపిస్తాడు” (జెకర్యా 12:1;; యాకోబు 3:9). మన విశ్వాస ద్వారమును తెరచుటకు వరుస మెట్లలో, దేవుడు మన తండ్రియై యుండుట విశ్వాసము యొక్క మొదటి ప్రాముఖ్యము (మలాకీ 1:6). దేవుడు మన ఆత్మలకు తండ్రి (హెబ్రీ 12:9). ఆత్మలన్నీ అనగా ప్రజలందరి “ఆత్మలు” తండ్రి మరియు ఆయన కుమారుని యొక్క తీర్పు కొరకు దేవుని దగ్గరకు తిరిగి వెళ్ళాలి (ప్రకటన 20:12-15). విచారకరముగా, నాస్తికులు మరియు కొందరు క్రైస్తవుల ఆత్మలు వారి శరీరములను విడిచిన తరువాత దేవునితో ఉండుటకు అనుమతించబడవు (మత్తయి 7:21; 10 :28; మార్కు 9:42-50).

మొదటి జీవాత్మ ఆదాము “ఆదాము రాబోవు వానికి గురుతైయుండెను” రోమా 5:14. రాబోవు వాడు క్రీస్తు. ఆయన ఆదాము లాంటి శరీరములో నజరేయుడైన యేసుగా భూమి మీదికి వచ్చినాడు. అపోస్తలుడైన పౌలు, “మరియు మనము మంటి నుండి పుట్టిన వాని పోలికను ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికయు ధరింతుము” 1 కొరింథీ. 15:49 అని దేవుని సంఘమునకు వివరించినాడు. ఆదాము వర్ణన మానవజాతికి చెందిన ప్రజలందరిని వివరిస్తుంది. మన మందరము ఆయన సంతానము (అపొ. కార్య. 17:24-28). దేవుని నిబంధనలకు విశ్వాసులైన మానవుల ఆత్మలు, ఇప్పుడు యేసు అనుభవిస్తున్న శరీరములాంటి శరీరములతో దేవుని పిల్లలుగా పరలోకములో జీవిస్తారు (1 యోహాను 3:2; ఫిలిప్పీ. 3:20, 21). అతని, ఆమె శరీరము లోని మానవ ఆత్మ జీవాత్మగా వివరించబడినది. అది భూమిమీద ఉన్నా లేక పర లోకములో ఉన్నా ఆత్మ యొక్క వివరణ ఇది. మన ఆత్మలు ఆదామునందలి మన శరీరములను విడిచిపెడతాయి అయితే మనము శరీరమునకు వెలుపల ఉండవలెనని కోరుకొనము (2 కొరింథీ. 5:1-5). నరకానికి వెళ్ళే ప్రజలు కూడ వారి ప్రస్తుత దేహములు విడిచిపెట్టిన తరువాత వేరే శరీరము వాగ్దానము చేయబడినారు (యాకోబు 2:26). యేసు మరియు బైబిలు వ్రాసిన ఆత్మ పూర్ణులైన మనుష్యులు జీవాత్మల యొక్క రెండు భాగములను గూర్చి తరచుగా మాట్లాడినారు.

“నా స్నేహితులైన మీతో నేను చెప్పినదేమనగా - దేహమును చంపిన తరువాత మరేమియు చేయనేరని వారికి భయపడకుడి. ఎవరికి మీరు భయపడవలెనో మీకు తెలియజేయుదును. చంపిన తరువాత నరకములో పడద్రోయు శక్తిగల వానికి భయ పడుడి, ఆయనకే భయపడుడని మీతో చెప్పుచున్నాను” లూకా 12:4, 5 అని యేసు చెప్పినాడు. మీరు అనుమాట అంతరంగ పురుషుని రూపించుటకు దేవుని నుండి వచ్చిన “ఆత్మ” అని మనమర్థము చేసికొనినాము (2 కొరింథీ. 4:16-18). పౌలు రోమా 6:13లో, మన “ఆత్మలు” మరియు అవి ఉండుటకు ఏర్పాటు చేయబడిన సాధనముల మధ్య స్పష్టమైన తేడాను చూపించినాడు. “మరియు మీ అవయవము లను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలోనుండి సజీవులమనుకుని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీఅవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించండి” ఈ సందర్భములో మన శరీరములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించాలని క్రైస్తవులు ఆజ్ఞాపింపబడినారు.

“మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు నాకు సూచించిన ప్రకారము నా గుడార మును త్వరగా విడిచిపెట్టవలసి వచ్చునని యెరిగి, నేను ఈ గుడారములో ఉన్నంత కాలము ఈ సంగతులను జ్ఞాపకము చేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచు కొనుచున్నాను. నేను మృతి చెందిన తరువాత కూడ మీరు నిత్యము వీటిని జ్ఞాపకము చేసికొనునట్లు జాగ్రత్త చేతును”

2 పేతురు 1:13-15 అని పేతురు చెప్పినాడు. భౌతిక మరణపు సాధారణత్వమునకు ఇది స్పష్టమైన వివరణ. నాస్తికులు ప్రకటించునట్లుగా ఇది జీవాత్మల ఉనికికి అంతము కాదు. విశ్వాసులైన క్రైస్తవులకు ఇది "ఆదాములాంటి" శరీరములో జీవించుటకు ముగింపు, క్రీస్తులాంటి శరీరములో జీవించుటకు ప్రారంభము. ఈ లేఖనములయందు విశ్వాసములేని క్రైస్తవులు సాధారణ మరియు ప్రత్యేకమైన మరణముపట్ల భయముతో ఉండు సమస్యను కలిగి ఉంటారు. వారి శరీరములను సాధనములుగా వారు దృష్టించారు; ఫలితముగా, వారు వారి శరీరము లను వారి గుర్తింపు యొక్క సందర్భములో కనబరుస్తారు. ఉదా: "ఆమె అందముగా ఉన్నది," "అతడు పొడవుగా నాజూకుగా ఉన్నాడు."

పైన చెప్పిన బైబిలు వేదాంతములోనికి క్రింది లేఖనములు విభజింపబడవలెను. "థియో" అనగా గ్రీకులో "దేవుడు" కాబట్టి థియోలజీ (వేదాంతము) అనగా దేవుని గూర్చి, మన కొరకైన ఆయన చిత్తమును గూర్చి పఠించుట.

*దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీని గాను, పురుషునిగాను వారిని సృజించెను.* *ఆది. 1:27*

ఈ దైవికవాక్యము ఈ ప్రశ్నను ఉత్పన్నము చేస్తుంది. జీవాత్మ యొక్క లింగమును ఏది నిర్ణయిస్తుంది? ఆది. 2:7పై ఆధారపడితే, జవాబు కష్టము కాదు. మన మిప్పుడు జీవిస్తున్న శరీరములోనికి మన ఆత్మలు ప్రవేశింపక ముందు అవి స్త్రీ, పురుష రెండూ కాదని మనము ముగింపునకు వచ్చినాము. అలాగే మనమిప్పుడు "మనము"గా గుర్తిస్తున్న మన ఆత్మలు, మన ప్రస్తుత శరీరములను విడిచిపెట్టిన తరువాత స్త్రీలు కాదు, పురుషులు కాదు కాబట్టి మన నూతన శరీరములలో మనకు వివాహముతో పనిలేదని (లూకా 20:34-36) యేసు చెప్పినాడు. యేసుక్రీస్తు నందు మీరందరూ విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. "మానవ ఆత్మలన్నింటి" యొక్క గుర్తింపు మరియు విలువను గూర్చి మాట్లాడుచున్నాడు. కాబట్టి అతడు "ఇందులో యూదుడని గ్రీసు దేశస్తుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు. పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తు నందు మీరందరూ ఏకముగా ఉన్నారు" (గలతీ. 3:28) అని కొనసాగించినాడు. "సూర్యుని క్రింద జీవితము" అను సందర్భములో యెషయా, పౌలు ఇద్దరూ దేవుని పిల్లల లింగ మూలమును గుర్తించినారు. యెషయా 43:5-7; 2 కొరింథీ. 6:18 చూడండి. మనము భూమిమీద జీవించుచుండగా, పురుష, స్త్రీ శరీరములోని దేవుని పిల్లల ఆత్మలతో కలిపి, మన భౌతిక మరణము నుండి తిరిగి లేచిన తరువాత, విశ్వాసులైన దేవుని ప్రజలందరూ యేసు ఇప్పుడు అనుభవిస్తున్న శరీరము లాంటి శరీరము అనుగ్రహింపబడతారు. "అయితే మృతులేలాగులేతురు? వారెట్టి శరీరముతో వత్తురని యొకడు అడుగును" 1 కొరింథీ. 15:35. ఈ ప్రశ్నలకు జవాబును తరువాత అధ్యయనములో ఆలోచించుదము; అయితే పౌలు సమాధానము వినగోరు వారు, దయచేసి పదిహేనవ అధ్యాయము తరువాత భాగమును చదవండి.

పురుషులు, స్త్రీలు వేరు వేరు శరీరములు కలిగి ఉన్నారు. కొన్ని అవయవాలు కనిపిస్తాయి, అయినప్పటికీ, కనిపించని భాగము మానవ మెదడు. మన మెదడులు మన ఆత్మల నివాసమైయున్నవి. "అయితే దేవుడు అవయవములలో ప్రతి దానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను" 1 కొరింథీ. 12:18. మన ఆత్మలు వెడలి పోయిన తరువాత మన మెదళ్ళు మట్టిలో కలిసిపోతాయి (యాకోబు 2:26). మన మనస్సులు, హృదయములు మరియు మనస్సాక్షుల యొక్క సామర్థ్యములు మన "ఆత్మల"కు చెందుతాయి. మన మనస్సులను తెలిసికొను సామర్థ్యము మన ఆత్మలకు ఉన్నది. "ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకేగాని మనుష్యులలో మరి ఎవరికి తెలియును?" 1 కొరింథీ. 2:11. మన మనస్సులు, మన మనస్సాక్షులతో కలిసి పనిపనిచేస్తుండగా, మన ఆత్మల యొక్క ఉద్దేశాలను, స్థితిని పరీక్షించగలవు (2 కొరింథీ. 13:5). భూమిమీద ప్రత్యేకమైన వేరు వేరు పాత్రలను స్త్రీ, పురుషులు పోషించవలసియుండుటవలన దేవుడు జీవాత్మల శరీరములను వేరువేరుగా సృజించి నాడు. స్త్రీ శరీరముతో జీవాత్మను రూపించుటకు ఒక కారణము కింది లేఖనములో స్పష్టముగా పేర్కొనబడినది. ఆదాము, హవ్వలు వివాహితులైన స్త్రీ, పురుషులను సందర్భములో ఈ లేఖనమును అర్థము చేసికొనవలెను (మత్తయి 19:3-6).

*అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేకపోయెను. అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢ నిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని పక్క టెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన పక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను. అప్పుడు ఆదాము ఇట్లనెను. నా యెముక లలో ఒక యెముక నా మాంసములో మాంసము ఇది నరునిలోనుండి తీయబడినది గనుక నారి అనబడును. కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు.* *ఆది. 2:20-25*

బైబిలు చదువుట ద్వారా "జీవాత్మను" దేవుడు ఎలా రూపించి వివరించినాడో వినుట, ఈ పాఠము యొక్క గురి. స్త్రీ, పురుషుల వేరు వేరు పాత్రలను గూర్చిన మన ధ్యానమునకు దీర్ఘ సంభాషణ జతచేయబడినది. జీవాత్మ అనగా ఏమిటో తేలికగా అర్థము చేసికొనుట కొరకు, ఇది మరియు ఇతర ఉప అంశములు తరువాత పాఠములో అన్వేషించబడును. అయినప్పటికి, మనము పూర్తిగా అన్వేషించి, అర్థము చేసికొనవలసిన మరొక తత్వమును దేవుడు జీవాత్మలలో సృష్టించినాడు. జీవాత్మ లందరిలో దేవుడు సృజించిన సహజ అవసరతలను గూర్చి యేసు తన "కొండమీది ప్రసంగములో" మాట్లాడినాడు.

*అందువలన నేను మీతో చెప్పున దేమనగా - ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారము కంటె ప్రాణమును, వస్త్రము కంటె దేహమును గొప్పవికావా? ఆకాశ పక్షులను చూడుడి; అవి విత్తవు*

*కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటి కంటే బహు శ్రేష్ఠులు కారా? మీలోనెవడు చింతించుట వలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు?* *మత్తయి 6:25-27*

యూదుల ఆలోచన కొరకు యేసు సూచించిన నాలుగు అలంకారిక ప్రశ్నలను గమనించండి. వారికి జవాబు తెలుసని దీనర్థము. అయినప్పటికీ కొందరు- వారు నమ్మిన దానిని పట్టించుకొననట్లు కనిపిస్తుంది. ఆహారము కంటే జీవితము శ్రేష్టమని, వస్త్రముల కంటే వారి శరీరములు శ్రేష్ఠమని, మరియు వారు పక్షుల కంటే దేవునికి విలువైన వారని వారు నమ్మినారు. "సూర్యుని కింద" జీవితము చింతించుట వలన మారదను సంగతి అనేకులవలె వారికి తెలుసు. వారికి తెలిసిన దానిలో వారి విశ్వాస ముంచవలెనని యేసు వారిని కోరుకొనినాడు.

జీవాత్మల శరీరముల యొక్క ఆరోగ్యమును కాపాడుటకు దేవుడు ప్రకృతి నియ మములను ఏర్పాటు చేసినాడు. ఈ నియమముల యొక్క కొత్త వైజ్ఞానిక వైఖరులు కనుగొనబడినవి. బహుశా, వీటిపై ప్రపంచమంతట ప్రతి దినము ప్రయోగశాలలో పరిశోధనలు జరుగుతూ ఉంటాయి. శాస్త్రవేత్తలు కొత్త చట్టములను సృష్టించలేరు; దేవుడు తన మనస్సులో పొందుపరచుకొని, విశ్వసృష్టి జరుగవలెనని చెప్పిన ప్రకృతి చట్టములను/నియమములను, కేవలము కనుగొంటున్నారు. ఆదాము సహజ శరీరములో ఆయన జీవ వాయువును ఊదక ముందు ఆయన ఈ ఏర్పాటు చేసినాడు. ఆదాము శరీరములో ఆయన సృష్టించిన అవసరతలను దేవుడు ఎరిగియున్నాడు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ప్రకృతిని మానవ జాతిని ఎరిగియున్నాడు. "ఆకాశ మందున్నవియు, భూమియందున్నవియు, ... సర్వమును ఆయన యందు సృజింప బడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను" కొలొస్స. 1:16. "ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు. గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్య నక్కరలేదు" యోహాను 2:24, 25. యేసు బోధించిన జీవనియమములకు శ్రోతలు ఆశ్చర్యముతో ప్రతిస్పందించినారు. "ఏలయనగా ఆయన ... అధికారముగల వానివలె వారికి బోధించెను" మత్తయి 7:29.

ఆదాము శరీరము, భద్రత ఆరోగ్యము కలిగిఉండునట్లు, ఆహారము, నీళ్ళ లాంటి కొన్ని వస్తువుల అవసరత కలిగియున్నది. ఆదాము జీవాత్మ కాకమునుపే దేవుడు వాటన్నింటినీ ఏదెను తోటలో ఏర్పాటు చేసియున్నాడు. ఆదాము తన భౌతిక సంక్షేమమును గూర్చి ఆహారము, నీళ్ళ కొరకు తన సొంత నిర్ణయములు-తీసికొనునట్లు, దేవుడు అతనిపై ఆధారపడలేదు. ఆహారము, నీళ్ల కొరకు వెదకునట్లు నడిపించు శక్తిని అతనిలో సృష్టించినాడు. మన మందరము ఆదాము లాంటి శరీరములు కలిగి యుండుట వలన ఈ శక్తులు మనలో కూడా పనిచేస్తూ ఉన్నవి. చంటి పిల్లలందరూ ఆకలి అను అవసరతతో పుట్టుటయే దీనికి నిదర్శనము. ఈ శక్తే మన సహజ వాంఛ లేక కోరిక అని పిలువబడుతుంది. సహజ అవసరతను తృప్తి పరచుకొనుటకు బడికి వెళ్ళి నేర్చుకొనవలసిన అవసరం లేదు. శ్వాసించుట సహజసిద్ధమైనది. మన పొట్ట, హృదయము, ఊపిరితిత్తులు మరియు అనేక ఇతర భాగములు, మనము నిద్రించుచు న్నప్పుడు కూడా పనిజేస్తూ ఉంటాయి. మన తాత్కాలిక గుడారమును కాపాడుటకు, ఈ సహజ అవసరతలు దేవుని ద్వారా మనలో ఉంచబడినవి (2 కొరింథీ. 5:1).

ఆదాము తన పోలికలో, అన్ని కాలములలో ప్రపంచములో నివసించు ప్రజలను పునరుత్పత్తి చేయు సామర్థ్యమును దేవుడు అతనికి కలిగించినాడు, అయినప్పటికి, ఆదామునకు సాటియైన సహాయము అవసరమైయున్నది. హవ్వ మరియు ఆమె పోలిక లాంటిపాత్రలకు ఇది చాలాప్రాముఖ్యమైయున్నది. "దేవుడు వారిని ఆశీర్వదిం చెను; ఎట్లనగా-మీరు ఫలించి-అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరచుకొనుడి" ఆది. 1:28. భూమిని నిండించు విషయములో ప్రజలు మంచి పనే జేసినారు. నేడు ఏడువందల ఇరవై కోట్లకు పైగా లెక్కింపబడుచున్నారు. మరల దేవుడు "ఇద్దరూ ఏకశరీరమగు" అవకాశమును వారికి ఇవ్వలేదు. ఆరోగ్యము కలిగిన స్త్రీ పురుషులందరూ వ్యతిరేక లింగము వారితో జతకలువవలెనన్న లైంగిక వాంఛ కలిగి ఉన్నారు. ఇది, దేవుడు మనలో ప్రతి ఒక్కరిలో లైంగిక సంబంధము కావలెనన్న బలమైన కోరికను ఉంచుట వలన జరిగినది (1 కొరింథీ. 7:8, 9). దేవుడు వివాహమును ఏర్పాటు చేసినాడను ఒక కారణమును బట్టి, లైంగిక సంబంధములు ఉన్నవని మన మర్థముచేసికొనుట వలన ఈ నడిపించు శక్తి క్రైస్తవులు వివాహం చేసికొనేలా చేస్తుంది. మన ఉన్నత అవసరతలైన భద్రత, ఘనత, మహిమ భంగము కాకుండా వ్యతిరేక లింగము వారితో మైధునములో పాల్గొనుటకు వివాహము అనుమతిస్తుంది. ఈ అవస రతను తీర్చుకొనుటకు దేవుని సత్యమును అడ్డగించు వారు, తమ లైంగిక వాంఛ తీర్చుకొనుటకు, స్వలింగ సంపర్కము లాంటి దుష్ట మార్గములను వెదకుతారు (రోమా 1:26, 27). స్వలింగ సంపర్కులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొననేరరు (1 కొరింథీ. 6:10). క్రైస్తవులు మరి ఎక్కువగా క్రీస్తువలె అభివృద్ధి చెందుట ద్వారా దురాశలన్నింటినీ జయించవచ్చును (రోమా 13:14). దుఃఖ పడుడని ఇతరులకు బోధించు బోధకులను సాతానుడు చెరపట్టినాడు. ఈ విధముగానే నేను పుట్టినాను. పరిశుద్ధాత్మ పౌలుకు ఈ సందేశమిచ్చినాడు.

*సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింప లేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింప గలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడా తప్పించుకొను మార్గమును కలుగజేయును.* *1 కొరింథీ. 10:13*

మనము భయంకరముగా, ఆశ్చర్యముగా నిర్మింపబడినాము. అయితే దేవుని యొక్క వాక్యశక్తి మనలో పనిచేయుట మనకింకా అవసరం (కీర్తన 139:14). ఆశ్చర్యమైన భాగము, దేవుని పోలికలో

దేవుని నుండి వచ్చిన మన ఆత్మలు (యాకోబు 3:9). దేవుడు సృజించిన దానిని ముఖ్యముగా మానవులను సృజించుటను గూర్చి అధ్యయ నము చేయుట ద్వారా, మన సృష్టికర్త స్వభావ లక్షణములను గూర్చి మనము మరెక్కువ సంగతులు నేర్చుకొనవచ్చును. యేసులాంటి ఆరోగ్యకరమైన దేవుని పిల్లల యొక్క జీవాత్మలలోని ఆత్మ అభివృద్ధిచెందు దృష్టాంతములను వివరించు ఆత్మ నియమ ములను దేవుడు ఏర్పాటు చేసినాడు. నూతన నిబంధనలో సూచించబడిన జీవనియమ ములు ఇవి (హెబ్రీ. 8:10). దీనిని గూర్చి మరొక పాఠములో పూర్తిగా చర్చించుదము. "ఆహారము, వస్త్రముల కంటే శ్రేష్ఠమైన జీవము" మత్తయి 6:25 కొరకు దేవుడు సృష్టించిన అవసరతలను గూర్చి, ఈ పాఠములో మన ఆసక్తి ఉంటుంది.

యేసు ఆ జీవనియమములను జీవించి, కొండమీద ప్రసంగములో వాటిని బోధించినాడు. ఇతర భౌతిక అవసరతలతో పాటు, మన సహజ అవసరతలైన సాంఘిక అంగీకారము, ఘనత, మహిమ కొరకు ఎలా తృప్తిని కనుగొనవలెనో యేసు బోధించి నాడు. వాస్తవానికి, పిల్లలు పుట్టిన మొదటి రోజు నుండి వారిని గమనించుట ద్వారా ఈ ఉన్నత అవసరతలను మనము వివేచించవచ్చును. వారికి భౌతిక మరియు సాంఘిక భద్రత తృప్తి కొరకైన అవసరత ఉన్నది. వారు నేర్చుకొని, సాధించవలెనన్న కోరిక కూడా కలిగి ఉంటారు. అప్పుడు వారు సాధించిన దానికి ఇతరుల మెప్పు కోరుతారు. ఇది మహిమ యొక్క సారాంశము. అదే అవసరతల తృప్తి కొరకు మనము మార్గాలను వెదకుతాము. ప్రపంచము మన తరగతి గది అయినప్పటికీ అది చాలదు; కాబట్టి "రాబోవు జీవితము"లో మన ఉన్నతావసరతల తృప్తి కొరకు క్రైస్తవుల నిరీక్షణ ఉంటుంది (మత్తయి 19:29).

మన భౌతిక అవసరతలు మన శరీరమునకు సంబంధించి ఉంటాయి, కానీ మన సాంఘిక అవసరతలు మన "ఆత్మల" సహజ వాంఛలు. మనము మన శరీరము నుండి వెళ్ళిపోయిన తరువాత కూడా సాంఘిక అంగీకారము కొరకైన అవసరత మనమింకా కలిగి ఉంటాము. మనమింకా పరలోక సైన్యము ద్వారా సాంఘికముగా అంగీకరింపబడవలెనని కోరుకుంటాము. యేసు తిరిగి వచ్చినప్పుడు మన ఉన్నత అవసరతలను తృప్తిపరుస్తాడని పేతురు చెప్పినాడు.

> *ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గానీ అవసరమును బట్టి నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంత కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష చేత శుద్ధపరచబడుచున్నది గదా? దాని కంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణ మగును.* 1 పేతురు 1:6, 7

మన అంతరంగ పురుషునిలో, భద్రత, సాంఘిక అంగీకారము మరియు వ్యతిరేక లింగము వారితో సంపర్కముఅను అవసరతలను దేవుడు ఎలా సృజించినాడో మనము చూచినాము. పౌలు మన ఆలోచన కొరకు మెప్పు, మహిమను కలిపినాడు.

> *ఆయన ప్రతి వానికి వాని వాని క్రియల చొప్పున ప్రతి ఫలమిచ్చును. సత్క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకు వారికి నిత్యజీవము నిచ్చును.* రోమా 2:6, 7

దేవుని ద్వారా మనలో సృజింపబడిన ఘనత, మహిమ అను సహజ అవసరతలను మనము కలిగియున్నామా? ఈ బహుబలమైన కోరికల తృప్తి కొరకు మనకు నిరీక్షణ నిచ్చు ఆయన ప్రణాళికలను గూర్చి మన బైబిలు అధ్యయనమునందు మనము నేర్చుకొనవచ్చును. జవాబు కచ్చితమైన **అవును,** ఘనత, మహిమ అవసరతతో మనము సృజింపబడినాము. దీనిని తెలిసికొనుటకు మనము చేయవలసినదంతా, చిన్న పిల్లలను, యౌవనస్తులను గమనించుట. ప్రపంచమంతట ప్రజలు, ఉయ్యాలలో నుండి యౌవ్వనము ద్వారా వృద్ధాప్యము వరకు ఏదో ఒకటి సాధించవలెనని చూస్తారు - కొందరికి ఏదో ఒకటి సహాయ పడుతుంది. సాధించుట నేర్చుకొనుటకు మనలను నడిపించు శక్తులు మనలోనే ఉన్నవి. మనము నేర్చుకొనిన దానిని మన మభ్యసింప వలెను. ఇది ప్రజలకు విలువైన వారముగా ఉండవలెనను జ్ఞానమునిస్తుంది.

మహిమ "డాగ్జా" అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. ఒకరికి విలువైన వారీగా ఉండుట మరియు మనము మెప్పు పొందిన స్థాయిలో వారి చేత అంగీకరించబడుట, మహిమ యొక్క ఫలితమైయున్నది. లూకా 14:7-14లో ఈ రెండు అవసరతలతో యేసు ఎలా వ్యవహరించినాడో దయచేసి చూడండి. భూమిమీద జీవితము; సాధన మరియు మహిమ కొరకు కొందరికి పరిమిత అవకాశములను ఇస్తుంది. దేవుని కుమారులుగా గుర్తింపు పొంది, వారి విశ్వాసము వేరుపారని బలహీన క్రైస్తవులు; ఈ రెండు సహజ అవసరతలకు పూర్తి సంతృప్తి కలుగునన్న నిరీక్షణ లేనివారై ఉంటారు. అనగా, ఈ బలీయమైనశక్తి వారిలో నుండి పూర్తిగా తొలగిపోతుంది. దేవుని చేత ఇవ్వబడిన వారి అవసరతల తృప్తికొరకు, కొత్త ద్వారములపై తట్టుట, వెదకుట, అడుగుట వదిలివేయు ప్రజలను చూచుట బాధాకరము (మత్తయి 7:7, 8).

దేవుడు మానవులను రెండు భాగములుగా సృజించినాడు, ఎందుకనగా ఆయన రాజ్యములో అనేక మంది పిల్లలను కలిగియుండు ప్రణాళికను సాతాను భంగపరు స్తాడని దేవుడు ముందుగానే ఎరిగియున్నాడు (రోమా 8:17-25). మూడవ పాఠములో ఈ అంశమును మనము ధ్యానించుదము. ఆయన రాజ్యములో మనము మహిమగల కుమారులముగా ఉండుటకు దేవుడు ఈ అవసరతలను మనలో ఉంచినాడు; కాబట్టి, మన భౌతిక మరణములో మన శరీరములను విడిచిపోవు మన "ఆత్మల" యొక్క సహజ అవసరతలన్నీ, ఆయన రాజ్యము మరియు నిత్య జీవమును స్వతంత్రించు కొనుటవలన పూర్తిగా తృప్తి పరచబడతాయి. భౌతిక మరణములో మన భౌతిక శరీరము లను విడిచిపెట్టు భాగము మన "ఆత్మలు." సూర్యునిక్రిందజీవితము యొక్క భౌతిక సంబంధమైన సహజ అవసరతల కొరకు తృప్తిని వెదకుట కంటే జీవితము నిజముగా శ్రేష్ఠమైనది

(ప్రసంగి 1:14). అది అపోస్తలుడైన పౌలు చెప్పినట్లుగా ఉంటుంది. "సత్క్రియ చేయు ప్రతి వానికి, మొదట యూదునికి గ్రీసు దేశస్తునికి కూడా, మహిమ, ఘనత, సమాధానమును కలుగును" రోమా 2:10. మహిమ, ఘనత, సమాధానము అను మన సహజ అవసరతల తృప్తి, నిత్యజీవము యొక్క పౌలు నిర్వచనమైయున్నది. దేవుని కుమారుల స్వాస్థ్యమునకు ఇది పాక్షిక వివరణ కూడా (ప్రకటన 21:7), "మహిమ, ఘనత, అక్షయతను" వెదుకుట ఎప్పుడూ విడిచిపెట్టని దేవుని పిల్లలకు మాత్రమే ఈ స్వాస్థ్యము. మర్త్యుడైన మనిషి దేవుని రాజ్యమునకు వెలుపల మన ఆత్మల అవసరతలకు సంతృప్తిని ఎప్పుడూ పొందలేడు (మత్తయి 6:33).

> *కావునా మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృషించుచున్నను, ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు.* *2 కొరింథీ. 4:16*

ఆయన ప్రపంచములను సృష్టింపక ముందు మహిమ కొరకైన వారి సహజ అవసరతను మనస్సునందుంచుకొనియున్నాడని ఎరిగి ఒక క్రైస్తవుడు, అతడు, ఆమె దేవుని నమ్ముట యుక్తము కాదని నిర్ణయించుకొనినట్లయితే వారి మహిమ కొరకైన దేవుని మర్మమైయున్న జ్ఞానమునకు సంబంధించి వారి "విశ్వాస ద్వారము" మూసుకు పోయి ఉంటుంది (1 కొరింథీ. 2:7). అయినప్పటికి మహిమ కొరకైన వారి అవసరత ఇంకా తృప్తిని వెదుకుతుంది. అనేక మంది మానవ జ్ఞానము ద్వారా కల్పింపబడిన ప్రణాళికలయందు వారి విశ్వాసముంచుతారు. వారికి మహిమకు సంబంధించిన అవసరతలేదని కొందరు తిరస్కరిస్తారు. ఇతరులు దీని కొరకైనా దేవుని ప్రణాళికను తిరస్కరిస్తారు. "దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" 2 కొరింథీ. 4:4 అని పౌలు వ్రాసినప్పుడు దీనిని తన మనస్సునందు కలిగి ఉండి ఉంటాడు. నిత్య మహిమ అనగానేమో దేవుని నిర్వచనము, యేసుక్రీస్తు వ్యక్తిత్వము ద్వారా వివరించ బడినది (యోహాను 1:4, 5; కొలొస్స. 1:25-28).